న్యూస్‌రీల్

షూటింగ్ సందడి



చిత్రీకరణలో పాల్గొన్న చిన్నారులు

భీమిని: కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్‌లో పల్లవి ఫోక్స్ యూట్యూబ్ ఛానల్ రచయిత రామటెంకి రాజలింగు ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పాట షూటింగ్ చిత్రీకరించారు. పల్లెల్లో బోగి, సంక్రాంతి, కనుమ పండుగ ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఆడపడుచుల రంగవల్లులు, బోగి స్నానాలు, గంగిరెద్దుల ఆటలు, బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలు, పిండివంటలతో పాటు హరిదాసు కీర్తనలను ఈ పాటలో చిత్రీకరించారు.

జానపద ఎక్స్‌లెన్స్ అవార్డులు



అవార్డులు పొందిన స్నేహ ఫౌండేషన్ విద్యార్థులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల జిల్లాకు చెందిన స్నేహ ఫౌండేషన్ నృత్య విద్యార్థులు ఆదివారం వరంగల్‌లో జరిగిన ఓరుగల్లు నృత్యోత్సవంలో పాల్గొని జానపద ఎక్స్‌లెన్స్ అవార్డులు సాధించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు నాట్య గురువు డాక్టర్ చిదానంద కుమారి తెలిపారు. ఇందులో నాగమణి, అలేఖ్య, జయలక్ష్మి, సాయిప్రణిత, అక్షరకృప, హాసిని, శ్రీవల్లి, వైష్ణవి, దర్శిని, మిధునదర్శిని, శ్రీలేఖ, కావ్యలహరి, హాసిని, సాయిశ్రీకరి, సన్విత‌లు గెలుపొందారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

మంచిర్యాలఅర్బన్: పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోళ్ల రామన్న, రాజావేణు డిమాండ్ చేశారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 13,14న రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి




వాటర్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఏమాజీ

నెన్నెల: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ సీనియర్ నాయకుడు కొయ్యల ఏమాజీ డిమాండ్ చేశారు. స్థానిక హాస్టల్‌ను ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు. సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 8లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్ చెడిపోయి సంవత్సరం అవుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాల ప్రారంభమై తొమ్మిది నెలలు గడుస్తున్నా, ఇంత వరకు యూనిఫాంలు లేవన్నారు. విద్యార్థులకు సబ్బుల బిల్లులు సకాలంలో అందడం లేదని ఆరోపించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు శైలేందర్‌సింగ్, నాయకులు కేశవరెడ్డి, గోవర్ధన్, అజ్మీర శ్రీనివాస్, దూది ప్రకాష్ ఉన్నారు.

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాట	రూ.15
పచ్చిమిర్చి	50
చిక్కుడు కాయ	40
బీరకాయ	100
వంకాయ	50
కాకరకాయ	60
బెండకాయ	40
అలసంద	40
దొండకాయ	70
ములక్కాయ	140
సోరకాయ	20
క్యాబేజీ	60
క్యారెట్	50
క్యాప్సికం	90
పాలకూర	40
తోటకూర	40

- మంచిర్యాలఅగ్రికల్చర్



నిర్మాణం.. నిబంధనలకు విరుద్ధం!

- కొత్తగా రోడ్డు నిర్మాణం కోసం పాత రోడ్డు తొలగింపు
- సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



భీమారం కొత్తపల్లి మధ్యలో తొలగించిన బీటీరోడ్డు

భీమారం: భీమారం మండలకేంద్రం నుంచి కొత్తపల్లి వరకు గల బీటీ రోడ్డుకు రూ.2.50కోట్లు మంజూరు కాగా పనులు ప్రారంభమయ్యాయి. బీటీ రోడ్డుని తొలగించే క్రమంలో సదరు కాంట్రాక్టర్ నిబంధనలు పాటించకుండా, సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయకుండానే పనులు చేస్తుండడంతో వాహనదారులు, ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ ఆటోలు, ప్రైవేట్ స్కూల్ బస్సులు, ద్విచక్రవాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై.. ప్రొక్లైన్‌తో పనులు జరుగుతుండగా, ప్రయాణించాలంటే ప్రజలు జంకుతున్నారు. దాదాపు 10కిలోమీటర్ల దూరం కంకర తేలి అధ్వానంగా ఉందని ఆరోపిస్తున్నారు.



అరెపల్లి సమీపంలో పాత రోడ్డు తొలగిస్తున్న జేసీబీ

సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి

రోడ్డు నిర్మాణం కోసం పాత రోడ్డుని తొలగించడంతో రోడ్డుపై వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎవరిని అడిగినా పట్టించుకోకపోవడం దారుణం. సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రజల సమస్య తీర్చాలి.

- లక్ష్మణ్, యువకుడు, అరెపల్లి

అడిగినా పట్టించుకోలేదు..

పాత రోడ్డు తొలగించి కొత్తగా రోడ్డు నిర్మించే ముందే కాంట్రాక్టర్‌ని తాత్కాలిక రోడ్డు నిర్మించాలని కోరాం. అయినా పట్టించుకోలేదు. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా తాత్కాలిక రోడ్డు నిర్మించాలి.

- ఓదేటి వాణి, సర్పంచ్ మద్దికల్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లిరూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 48మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.23లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి మెరుగైన చికిత్స అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

బెల్లంపల్లిరూరల్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) క్యాలెండర్, డైరీని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విద్యాబోధన చేసి, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, ఎంపీపీ శ్రీనివాస్, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నెన్నెల: మండలంలోని జంగాల్‌పేట బీఆర్ఎస్ నాయకుడు చింత సతీష్ తండ్రి లస్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతి, సర్పంచ్‌లు రావుల సత్తన్న, బాపు, నాయకులు భీమాగౌడ్, రమేష్‌గౌడ్, కోట శంకర్, మొండేగౌడ్ ఉన్నారు.

ఘనంగా ఆదివాసీ ఆత్మగౌరవ దినోత్సవం



జిల్లెడలో జెండా ఎగురవేస్తున్న ఆదివాసీలు



ముల్కల్లలో పతాక ఆవిష్కరణలో ప్రజలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని ముల్కల్లలో ఆదివారం 21వ ఆదివాసీ ఆత్మగౌరవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆదివాసీ కొలవార్ సంఘ నాయకులతో పాటు ముల్కల్ల సర్పంచ్ మంచాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివాసీ ఆత్మగౌరవ దినోత్సవం, భీమదేవర జెండా పండగను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాజేశ్, రాములు, మదునయ్య, రాజం, భీమక్క, పోశం పాల్గొన్నారు.

ఊరూరా భీమదేవర పండుగ

వేమనపల్లి: మండలంలోని గొర్లపల్లి, జిల్లెడ గ్రామాల్లో భీమదేవర జెండా పండుగను ఆదివాసీ మన్నేవార్ కులస్తులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ఉన్న భీమదేవర ఇల్లారుల వద్ద జెండాలు ఏర్పాటు చేసి ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

చిన్నారులకు నృత్య పోటీలు

జన్నారం: సంక్రాంతిని పురస్కరించుకొని 'మెగా చిల్డ్రన్ యూత్' పేరుతో ఈ నెల 14, 16 తేదీల్లో 8నుంచి 18సంవత్సరాల వయస్సు పిల్లలకు పాటలు, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు హోళి ప్రేయర్ హౌజ్ పాస్టర్ పురుషోత్తం తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఎస్సై సతీశ్, ఎంపీటీసీ రియాజోద్దీన్, హరిత రిసార్ట్ మేనేజర్ వీరేందర్, పురుషోత్తం ఆవిష్కరించారు. పాటలు, నృత్య పోటీలతో పాటు బైబిల్ క్లాస్, కథలు, బొమ్మలు వేయడం పోటీలు నిర్వహిస్తున్నట్లు, గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.


కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని పెద్దంపేట, టీకానపల్లి గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని రాబోయే రోజుల్లో పార్టీ గెలుపునకు సైనికుల్లా పని చేయాలని పలు సూచనలు చేస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశనం చేశారు. సమావేశంలో పెద్దంపేట సర్పంచ్ పొట్టాల సుమలత, ఎంపీటీసీలు ఒడ్డె బాలరాజు, డేగ బాపు, నాయకులు చిట్ల సత్యనారాయణ, పూదరి తిరుపతి, మాధవరపు రాజేశ్వర్‌రావు, శ్రీశైలంగౌడ్, నాయికిని సురేందర్, రామంచ శ్రీనివాసగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ప్రేమ్‌సాగర్‌రావు

సాక్షి సినిమాలు



మంచిర్యాల

శ్రీనివాస	:ధమాక
వెంకటేశ్వర	:ఒక్కడు
జెమిని సినిమా స్క్రీన్ 1	: లక్కీ లక్ష్మణ్/ టాప్‌గేర్/ఎఫ్ఎం2
జెమిని సినిమా స్క్రీన్ 2	: ధమాక/ అవతార్-2/ప్రత్యర్థి

లక్సెట్టిపేట

మహానంద	: ధమాక

జన్నారం

రాఘవేంద్ర	: రాజయోగం

చెన్నూర్

శ్రీశ్రీనివాస	:ధమాక

బెల్లంపల్లి

రామకృష్ణ	: ధమాక
బాలాజీ	:ఒక్కడు

సీసీసీ

దేవి	: 18 పేజెస్
తిరుమల	: కింగ్‌డమ్ ఆఫ్ ద డైనోసార్

- మంచిర్యాలటౌన్



నస్పూర్‌లోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం 2002-03టెన్త్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నాటి తరగతి గదుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు.

- శ్రీరాంపూర్

బీఆర్ఎస్‌ను ఆదరించండి

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

జన్నారం: బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో పల్లెలు అభివృద్ధి చెందాయని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖానాయక్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్, కిష్టాపూర్ గ్రామాల్లో ఆదివారం ఆమె పర్యటించారు. వెంకటాపూర్‌లో దళితబంధు పథకంపై అవగాహన కల్పించారు. కిష్టాపూర్‌లో ఇటీవల ఇరాఖ్‌లో మృతిచెందిన సాయిలు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయడానికి బీఆర్ఎస్‌ను ఆదరించాలని, అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు రాజేష్ యాదవ్, జనార్దన్, సునీత తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

బీఆర్ఎస్ పాలనలో అవినీతికి అందలం

- మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్

జన్నారం: బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు అందలం ఎక్కుతున్నాయని, అక్రమాలను తగ్గించాలంటే బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ పేర్కొన్నారు. మండలంలోని పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీలో ఆదివారం 'గడపగడపకు బీజేపీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరెంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించుకుంటుందని ఆరోపించారు. సర్పంచుల ఖాతాలో జమ చేసిన కేంద్ర ప్రభుత్వం నిధులను, వారికి తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం ఇందుకు నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు తగ్గాలంటే రానున్న ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొంతం శంకరయ్య, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బద్రి నాయక్, మండల అధ్యక్షుడు గోలి చందు, బీజేపీ, బీజేవైఎం నాయకులు తిరుపతినాయక్, మధుసూదన్‌రావు, జగన్‌గౌడ్, మహేశ్, ప్రవీణ్, సూర్యం, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.



పర్యటిస్తున్న రాథోడ్ రమేశ్

సంక్షిప్త వార్తలు

క్యాలెండర్ల ఆవిష్కరణ

భీమిని/శ్రీరాంపూర్/జన్నారం: 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం పలు మండలాల్లో ఆవిష్కరించారు. భీమిని మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల వృత్తిదారుల సంఘం క్యాలెండర్లను బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్‌గుప్తా ఆవిష్కరించగా, నస్పూర్ కాలనీలోని సీతారామ కళ్యాణ మండపంలో రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముల్కల్ల మల్లారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి ఆవిష్కరించారు. జన్నారం మండల కేంద్రంలో గౌడ సంఘం క్యాలెండర్లను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేశ్‌గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు మూల భాస్కర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాడేటి రమేశ్‌గౌడ్, కోశాధికారి సతీశ్‌గౌడ్ తదితరులు ఆవిష్కరించారు.

నేటి నుంచి గ్రామాల్లో గ్రామసభలు

జైపూర్: మండల వ్యాప్తంగా సోమవారం నుంచి 2023-2024 గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జీపీడీపీ) గ్రామసభలు నిర్వహించనున్నట్లుగా ఎంపీడీవో సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కోటపల్లి: మండలంలోని పిన్నారం గ్రామానికి చెందిన క్రీడాకారుడు పత్రి రవితేజ స్మారకార్థం నిర్వహించిన కోటపల్లి, వేమనపల్లి మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై వెంకట్ ప్రారంభించారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమారెడ్డి, ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయకులు శశిపాల్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

భీమిని: యువకులు క్రీడల్లో రాణించాలని కన్నెపల్లి ఎస్సై సురేష్ అన్నారు. కన్నెపల్లి మండలంలోని వీరాపూర్, ముత్తాపూర్, కన్నెపల్లి యువకులకు ఆదివారం క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేశారు.

'రాజేష్ మృతి పార్టీకి తీరని లోటు'

బెల్లంపల్లిరూరల్: సీపీఐ పార్టీ జిల్లా నాయకుడు, బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యుడు జూపాక రాజేష్ మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని సీపీఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ అన్నారు. రాజేష్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం రంగపేటలో ఏర్పాటు చేసిన స్మారక స్థూపాన్ని ఆయన ఆవిష్కరించి నివాళులర్పించారు.

అటెన్షన్ ప్లీజ్..



చెన్నూర్‌రూరల్: మండలంలోని పొక్కూరులో హెల్త్ సబ్‌సెంటర్ కోసం నిర్మించిన భవన నిర్మాణం అసంపూర్తిగా ఉంది. దీంతో గ్రామంలో ఓ గదిని అద్దెకు తీసుకొని సబ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకొని భవన నిర్మాణం పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

సంబంధిత అధికారి: ఆర్అండ్‌బీ ఏఈ, భరత్ | ఫోన్ నంబర్: 94408 19099

రోడ్లపక్కనే సంత.. ప్రయాణికుల చింత



దండేపల్లి మండల కేంద్రంతో పాటు, మండలంలోని తాళ్లపేట, మేదరిపేట, ముత్యంపేట గ్రామాల్లో వారసంతల నిర్వహణకు ప్రత్యేక స్థలాలు లేకపోవడంతో రోడ్లపక్కనే నిర్వహిస్తున్నారు. దీంతో కొనుగోలుదారులు, ప్రయాణికులు, వ్యాపారులకు ఇబ్బంది కలుగుతోంది. సంతల నిర్వహణకు ప్రత్యేక స్థలాలు కేటాయిస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై మండల పంచాయతీ అధికారి సత్యనారాయణను సంప్రదించగా సంతల ఏర్పాటుకు ప్రత్యేక స్థలాలు లేనికారణంగా, అలా నిర్వహించాల్సి వస్తోందని చెప్పారు.

- దండేపల్లి